విద్యుత్ వినియోగదారుల కోసం నూతన సేవలు

తొర్రూరు, జూన్ 6: తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల సబ్‌స్టేషన్లకు సంబంధించి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్‌వోసీ)కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసేందుకు నంబర్లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తినా, సరఫరాలో అంతరాయాలు ఉన్నా సంబంధిత సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారుడి వివరాలను సంబంధిత ఏఈ, లైన్‌మెన్, సిబ్బందికి చేరవేస్తారని, సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా సబ్‌స్టేషన్ల వారీగా కేటాయించిన, సంబంధిత ఏఈల ఫోన్ నంబర్లను విడుదల చేశారు.

సెక్షన్ పేరు	ఎఫ్‌వోసీ సెల్ నంబర్	ఏఈ సెల్ నంబర్
తొర్రూరు టౌన్	9491075150	9440814102
చిన్నవంగర	9491074684	9440814101
పెద్దవంగర	9491075155	7901678233
నెల్లికుదురు	9491075151	9440814103
మునిగలవీడు	9491075152	6304597810
దంతాలపల్లి	9491075153	9440811341
నర్సింహులపేట	9491075154	8333923911
మరిపెడ	9491075122	9440814850
ఎల్లంపేట	9491075124	9440814851
చిన్నగూడూరు	9491075126	7901678241

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేయొద్దు

- తెలంగాణ వాచ్‌డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరన్న

కేసముద్రం, జూన్ 6: కేసముద్రం మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చవద్దని తెలంగాణ వాచ్‌డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేయడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ లేదన్నారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించకుండా కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం మున్సిపాలిటీ చేయాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు. మున్సిపాలిటీ చేయడం ద్వారా వందల మంది కూలీలకు ఉపాధి పథకం దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న ఇంటి పన్నులు పది రెట్లు పెంచి వసూలు చేస్తారని, జిల్లాలో ఇప్పటికే డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీలు నిధులు లేక అభివృద్ధి కుంటు పడిందన్నారు. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీలను కూడా రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. నిరసనలో నర్సింగం, వెంకటేశ్వర్లు, బాణాల రఘు, హరిదాసు, వేణుగోపాల్, శ్రీనివాస్, తాడ్వాయి ఐలయ్య, బేతు సుధాకర్, చంద్రమ్మ, ఎల్లమ్మ, ఉపేంద్ర పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలి

దంతాలపల్లి, జూన్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతుల రుణాలను వెంటనే మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరతూ గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలు అందించి, రైతు పంటకు గిట్టుబాటు ధరలు ముందే నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పుట్టగొడుగుళ్లా పుట్టుకొస్తున్న విత్తనాల కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ లోపిస్తుండడంతో రైతులను కొందరు మోసం చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు వెంకన్న, లింగన్న, నాగయ్య, మధుకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి గ్రామ కాపురస్తులగు శ్రీ సుదగాని శ్రీధర్, తండ్రి: వెంకన్న, నివాసం: గ్రామము: కంబాలపల్లి, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 943/2020, తేది: 27-01-2020, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటి నెం. 8-146 గల స్థల విస్తీర్ణము: 208 చ.గ.లు లేదా 173.91 చ.మీ. గల దానికి హద్దులు: తూర్పు: గ్రామ పంచాయితీ రోడ్డు, పడమర: షేక్ పాషా గృహము, ఉత్తరం: గ్రామ పంచాయితీ రోడ్డు, దక్షిణం: గ్రామ పంచాయితీ రోడ్డు.
తేది: 06-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, వేంనూర్, నేతాజీతండ గ్రామ కాపురస్తులగు శ్రీ ధరావత్ రాజ్ కుమార్, తండ్రి: కృష్ణ, నివాసం: గ్రామము: నేతాజీతండ, వేంనూర్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 1135/2024, తేది: 31-01-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఉత్తరతండ (వేంనూర్) గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటి నెం. 6-124 (Assessment No. 893) గా గల R.C.C. కప్పుగల గృహ నిర్మిత విస్తీర్ణము: 177.77 చ.గ.లు లేదా 148.64 చ.మీ. గల దానికి హద్దులు: తూర్పు: దాత గారి స్థలము, పడమర: గ్రామ పంచాయితీ రోడ్డు, ఉత్తరం: దాత గారి స్థలము, దక్షిణం: బోడ జమ్ల గారి గృహము.
తేది: 06-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
JANGAON - 9182777565

నకిలీ విత్తనాలపై నజర్

- జిల్లాలో 21 బృందాల ఏర్పాటు
- మహబూబాబాద్‌లో విత్తన దుకాణాల్లో కలెక్టర్ తనిఖీలు

మహబూబాబాద్, జూన్ 6, (నమస్తే తెలంగాణ): నకిలీ విత్తనాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, విత్తనాల షాపుల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ విత్తన షాపుల్లో తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలానికి ఒక బృందం ఏర్పాటు చేయగా, అందులో ఎస్సై, తహసీల్దార్, ఏవో ఉంటారు. జిల్లాలో 18 మండలాలకు ఒకటి చొప్పున 18 బృందాలు పనిచేస్తున్నాయి. తొర్రూరు, మహబూబాబాద్ డివిజన్‌కు రెండు బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో డీఎస్పీ, ఆర్డీవో, ఏడీఏ అధికారులు ఉంటారు. ఇక జిల్లా స్థాయిలో ఎస్పీ, డీఏవో, కలెక్టర్ ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విత్తన విక్రయాల షాపులో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

తనిఖీ చేస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్‌లో కలెక్టర్ తనిఖీ..

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి కే అభిమన్యుడుతో కలిసి గురువారం మహబూబాబాద్ పట్టణంలోని విత్తన దుకాణం, కిసాన్ అగ్రిమాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని పత్తి, మిర్చి, వరి, మక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలను స్వయంగా పరిశీలించారు. ధరల పట్టిక, ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్, రోజు వారీగా జరిగిన అమ్మకం, రైతుల వివరాలు, రైతులకు అమ్మిన విత్తన రిజిస్టర్లను పరిశీలించారు. దుకాణంలో అనుమతి లేని, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మేవిధంగా చూడాలని తెలిపారు. ప్రతిరోజూ వచ్చిన సరుకు, రైతులకు అమ్మిన విత్తనాలు, ముగింపు స్టాక్ –వివరాలు రికార్డులో నమోదు చేయాలని, లూస్ విత్తనాలు అమ్మినా, పీడీ యాక్ట్ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డివిజన్, మండలాల వారీగా టాస్క్‌ఫోర్స్ బృందాలను (పోలీస్, రెవెన్యూ, వ్యవసాయశాఖ) అధికారులతో ఏర్పాటు చేశామని, ఈ టాస్క్‌ఫోర్స్ టీంలు ప్రతి రోజూ విత్తన దుకాణాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకొని రిపోర్ట్–సబ్మిట్ చేయాలని ఆదేశించారు. తనిఖీలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

మహబూబాబాద్ రూరల్ : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారీ అమ్మిన విత్తనాలు, రైతుల వివరాలు, విత్తన స్టాక్‌ను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. దుకాణంలో అనుమతి లేని విత్తనాలను అమ్మొద్దని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. పత్తి, మిరప, వరి, మక్కజొన్న విత్తనాల స్టాక్‌ను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో డివిజన్ వారీగా టాస్క్ ఫోర్స్ టీమ్‌లను వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఏర్పాటు చేశామని, ప్రతి రోజూ విత్తన దుకాణాలను తనిఖీ చేసి రిపోర్ట్ అందజేయాలని పేర్కొన్నారు.

సత్తిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రవిచంద్ర

మృతుడి కుటుంబానికి ఎంపీ పరామర్శ

కేసముద్రం, జూన్ 6: మండలంలోని కేసముద్రం విలేజ్‌కి చెందిన వేముల సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను గురువారం రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమారుడు శ్రీనివాస్‌రెడ్డిని ఓదార్చారు. ఎంపీ వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, సట్ల నర్సయ్య, సంకపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సర్టిఫికెట్ల జారీలో జాప్యంపై నిరసన

కేసముద్రం, జూన్ 6: విద్యార్థులకు అందించాల్సిన కులం, ఆదాయం సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్టిఫికెట్ల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని రోజులు గడుస్తున్నా జారీ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. వెంటనే కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. నిరసనలో విజయ్ కుమార్, ఐలేశ్, సురేశ్, శ్రీను, మంగీలాల్, వెంకన్న, నరేశ్ ఉన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు అందించాలి

నర్సింహులపేట, జూన్ 6: పొలం సాగు, భూసారం పెంచేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఇన్‌చార్జి ఏవో రామకృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన పత్తి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మధ్య దళారులు విత్తనాలను దారి మళ్లిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో చిర్ర యాకన్న, మనోజ్, యాకసాయిలు, సర్వర్, కొమురయ్య, పెంటయ్య, ఐలయ్య సాయన్న, రమేశ్ తదితరులు ఉన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న రెడ్యానాయక్

ఉగ్గంపల్లిలో ఆలయ వార్షికోత్సవం

చిన్నగూడూరు, జూన్ 6: మండలంలోని ఉగ్గంపల్లిలో రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం జరిపించారు. వేడుకల సందర్భంగా గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అర్చనలు, అభిషేకాలు చేశారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్థానికులతో కలిసి రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటా సుఖసంతోషాలు కలుగాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరిగిన విద్యుత్ స్తంభం, ఎగిరిపోయిన పాల కేంద్రం పైకప్పు

గాలివాన బీభత్సం

దంతాలపల్లి, జూన్ 6: మండలంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. బుధవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ వర్షానికి కుమ్మరికుంట్ల, దాట్ల, పెద్దముప్పారం గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. స్తంభాలు విరగడంతో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కుమ్మరికుంట్ల గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో విషయం తెలుసుకున్న విద్యుత్ సబ్బంది సకాలంలో స్పందించి కరెంట్ సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. ఇంటిపై కప్పులు గాలికి ఎగిరిపడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రోహిణీ కార్తె శివారులో కురిసిన వర్షానికి రైతులు పొలం బాట పట్టారు. గింజలు నాటే కార్యక్రమంలో రైతన్నలు బిజీబిజీగా కనిపించారు.

నవజాత శిశువు
సేవలపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, జూన్ 6: నవజాత శిశువుల సేవల కోసం అంబులెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని పైలట్ శివ ప్రసాద్, ఈఎంటీ చందు అన్నారు. గురువారం మండల పరిధిలోని మల్యాల పీహెచ్‌సీలో నవజాత శిశువు సేవలపై అవగాహన కల్పించారు. చిన్న పిల్లలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే అంబులెన్స్‌ను సంప్రదించాలని, వాహనంలో అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. వెంటిలేటర్ సైతం అందుబాటులో ఉంటుందని, చిన్నపిల్లలను క్షేమంగా దవాఖానకు తరలిస్తారని తెలిపారు. వాహనాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష తనిఖీ చేశారు. వైద్యం కోసం మరింత సమాచారానికి 8341 800585 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులను
వేగవంతం చేయాలి

పెద్దవంగర, జూన్ 6: అమ్మ ఆదర్శ పాఠశాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో బీ వేణుమాధవ్ అన్నారు. గురువారం మండలంలోని ఆయా పాఠశాలల్లో చేస్తున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ సురేశ్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

శ్రీనివాస్‌కు గ్రీన్ చాంపియన్ అవార్డు

పెద్దవంగర, జూన్ 6: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో పెద్దవంగర గ్రామానికి చెందిన ఎదునూరి శ్రీనివాస్‌కు తెలంగాణ గ్రీన్ చాంపియన్ అవార్డును ఐపీఎస్‌లు వాణిప్రసాద్, బూదన్‌జ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పర్యావరణంపై సమాజంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డును అందజేశారని తెలిపారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు

'ఉపాధి'కి తూట్లు పొడుస్తున్న కేంద్రం

బయ్యారం, జూన్ 6: జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగిస్తూ తూట్లు పొడుస్తున్నదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కమిటీ కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ నెల 10న బయ్యారంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గొల్లగూడెం, నర్సాతండా గ్రామాల్లో ప్రచారం చేశారు. పని ప్రదేశాల వద్ద ఉపాధి కూలీలను కరపత్రాలు పంచి మాట్లాడారు. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి ఏటేటా కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తోందన్నారు. దీంతో పనిదినాల తగ్గిస్తుందని, పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు, వసతులు కల్పించకపోవడం వల్ల కూలీలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం మండల నాయకులు గుండెబోయిన లింగముల్లు, హన్మ, శేషు, నాయకులు నేతకాని రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎంపీ

మహబూబాబాద్ రూరల్, జూన్ 6: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎంపీ పోరిక బలరాంనాయక్ గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సీఎంకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచంద్రూనాయక్, కోరం కనకయ్య, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

'ఎదురింటి అమ్మాయి' షూటింగ్ ప్రారంభం

తొర్రూరు, జూన్ 6: మండల కేంద్రానికి చెందిన కళాకారులు నిర్మిస్తున్న ఎదురింటి అమ్మాయి వెబ్ సిరీస్ షూటింగ్‌ను గురువారం ప్రారంభించారు. వరంగల్‌లోని భద్రకాళీ అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాన్ని నిర్మాత సాయిప్రసన్నచారి ప్రారంభించి మాట్లాడారు. షూటింగ్‌ను వరంగల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తామని, త్వర లో రిలీజ్ చేస్తామన్నారు. హీరోయిన్‌గా బుట్టబొమ్మ(శృతి), హీరో మహేశ్‌చంద్ర, కెమెరామెన్‌గా భోగ వివేక్, డైరెక్టర్‌గా రాగి ఈశ్వర్‌ప్రసాద్‌శర్మ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ గద్దల అఖిల్, రెడ్డబోయిన దిలీప్‌కుమార్, భరత్, శైలేందర్, శరత్, సంజయ్, హరీశ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

మా అమ్మను ఆదుకోండి..

- దాతల సహకారం కోసం ఎదురుచూపు

తొర్రూరు, జూన్ 6: జన్మనిచ్చిన తల్లి ఆరోగ్యం క్షీణించడంతో రక్షించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని కుమారులు దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. తొర్రూరు మండలం కంతాయపాలెం గ్రామానికి చెందిన బేడ బుడగజంగాల కులానికి చెందిన పస్తం ముత్యాలు భర్త ముత్తయ్య ఇతర ప్రాంతాల్లో సంచరిస్తూ జీవనోపాధి పొందేవారు. వీరికి ముగ్గురు కుమారులు రాజేశ్, రమేశ్, సాయి ఉన్నారు. వారి చిన్నతనంలోనే తండ్రి ముత్తయ్య హెచ్ఐవీతో మృతిచెందగా, అప్పటి నుంచి తల్లి ముత్యాలు పోషన చూసుకుంటున్నది. కాగా, ఆరు నెలలుగా తల్లి ఆరోగ్యం క్షీణించడంతో మంచం పట్టింది. తల్లికి వైద్య పరీక్షలు చేయించడానికి ఆర్థిక స్తోమత లేని కుమారులు తల్లిని కాపాడాలంటూ గ్రామంలోని యువతను కోరగా వాట్సాప్ ద్వారా వైరల్ అవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం, దాతలు సహకరించి తమకు ఆర్థిక సాయం అందించి తమ తల్లిని కాపాడాలని కుమారులు కోరుతున్నారు. వాట్సాప్ గ్రూప్‌నకు సంబంధించిన కమ్మగాని శ్యామ్ ఫోన్‌పే, గూగుల్ పే నంబర్ 99499 49907కు దాతలు సాయం అందించి సహకరించాలని కోరారు.

దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న కుమారులు

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నళినీ నారాయణ

తొర్రూరు, జూన్ 6: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నళినీ నారాయణ అన్నారు. గురువారం తొర్రూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే పలు రాయితీలను పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఒక జత యూనిఫాంను హెచ్ఎం స్వాతి అందజేశారు. అనంతరం అందరిచేత ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సూదగాని మాధవి, ఏపీవో సంజీవరావు, సీసీ రేణుక, గ్రామ కార్యదర్శి సుమన్, వీఏవో రజిత, ఉపాధ్యాయురాలు హారిక, అంగన్‌వాడీ టీచర్ మనోధర, తేజస్వి, మహిళా గ్రూపు సభ్యులు కవిత, సునీత, స్వప్న, సుమలత, ఝాన్సీ, మాధవి, శారద, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రావు, జీపీ సిబ్బంది ఉప్పమ్మ, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : వెంకటాపురంలో మాట్లాడుతున్న నళినీ నారాయణ

పెద్దవంగర : ర్యాలీలో పాల్గొన్న డీఈవో రామారావు, ఉపాధ్యాయులు

మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ రూరల్: బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా బద్రినారాయణ అన్నారు. గురువారం బడిబాటలో భాగంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, రమాదేవి, సంగీత, దుర్గయ్య, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్కార్ బడులను వినియోగించుకోవాలి

కురవి: సర్కార్ బడుల్లో మెరుగైన విద్యనందిస్తున్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కురవి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వహీద్ అన్నారు. మండల కేంద్రంలో బడిబాట నిర్వహించి, కర పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంపటి